**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్త విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ.20.09.2025** **సమయం. 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. భారతదేశం విదేశాలపై ఆధారపడకుండా ప్రతి రంగంలోనూ స్వావలంబన సాధించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. దేశ ప్రజల ప్రయోజనం కోసం జిఎస్‌టి స్లాబ్‌లను సవరించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.
3. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వచ్చే రెండు రోజుల్లో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.
4. షెన్‌జెన్ అరీనాలో జరిగే - చైనా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్, పురుషుల డబుల్స్ సెమీఫైనల్ మ్యాచ్ - భారత జంట - సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి మలేషియా జంట - ఆరోన్ చియా, సోహ్ వూయ్ యిక్ ల మధ్య జరుగుతోంది.

..........................................

**HYDERABAD PRASAR BHARATI:**

నాణ్యమైన కార్యక్రమాలతో ప్రజలకు చేరువ కావాలని ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ - దూరదర్శన్ అధికారులు, ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు తాజా సమాచారాన్ని అందించి, దేశ నిర్మాణంలో వారు పాలుపంచుకునేలా దోహదపడాలని సూచించారు. సెహగల్ ఈరోజు హైదరాబాద్ దూరదర్శన్ యాదగిరి కేంద్రాన్ని సందర్శించి, ప్రసార కార్యక్రమాలను సమీక్షించారు. యువత, మహిళలు, రైతుల కోసం కార్యక్రమాల

రూపకల్పనపై దృష్టి పెట్టాలనీ, ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సరైన స్లాట్‌లను గుర్తించాలని అన్నారు. నాణ్యమైన కార్యక్రమాలతో దూరదర్శన్ కేంద్రం ఆదాయాన్ని కూడా పెంచాలని అన్నారు. వార్తల సేకరణ, ప్రసారంలో సాంకేతికతను వీలు అయినంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని, ప్రైవేట్ వార్తా ఛానెళ్లతో పోటీ పడే మార్గాలను అన్వేషించాలని సూచించారు. అంతకు ముందు, హిందీ పఖ్వాడా వేడుకల్లో పాల్గొన్న ఛైర్మన్, జీవితంలో రాణించాలంటే కనీసం మూడు భాషలు తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో హిందీ ఒకటనీ, ఉద్యోగులు మాతృభాషతో పాటు హిందీ పై పట్టు సాధించాలన్నారు.

**----- NSD**

**KS శర్మ:**

ప్రసార భారతి మాజీ CEO K.S. శర్మ ఈ రోజు హైదరాబాద్ లో మరణించారు. ఆయన వయసు 80 సంవత్సరాలు. ఆంధ్ర ప్రదేశ్ క్యాడర్ IAS అధికారి అయిన KS శర్మ - దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ గా కొద్ది కాలం, ఆ తర్వాత ప్రసార భారతి CEO గా 2006 వరకు సేవలు అందించారు. దూరదర్శన్ డైరెక్ట్ టు హోమ్, DD డైరెక్ట్ ప్లస్ లాంటి సేవలను చేపట్టటంలో శర్మ కీలక పాత్ర పోషించారు.

**NSD**

## RAJNATH-MOROCCO VISIT

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఎల్లుండి నుంచి రెండు రోజులపాటు మొరాకో లో పర్యటిస్తారు. ఉత్తర ఆఫ్రికా దేశానికి రక్షణ మంత్రి పర్యటన ఇదే తొలిసారి కాగా భారత్- మొరాకో మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సంబంధాల నేపథ్యంలో ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకోనుంది. పర్యటనలో భాగంగా, బెర్రెచిడ్‌లో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ తయారు చేసిన పదాతిదళ పోరాట వాహనాల నూతన తయారీ కేంద్రం ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొంటారు. ఇది ఆఫ్రికాలో మొట్టమొదటి భారతీయ రక్షణ తయారీ కర్మాగారం. రక్షణ,

వ్యూహాత్మక, పరిశ్రమ సహకారాన్ని పటిష్టం చేసేందుకు మొరాకో రక్షణ మంత్రి అబ్దేల్లిఫ్ లౌడియీతో రాజ్ నాథ్ సింగ్ ద్వైపాక్షిక సమావేశం జరుపుతారు.

**NSD**

**GST-RAILWAYS**

GST తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు నేరుగా అందించే ప్రయత్నంలో, రైల్వే మంత్రిత్వ శాఖ రైళ్లలో, రైల్వే ప్రాంగణంలో లభించే ప్యాకేజ్డ్ తాగునీటి MRPని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. అందువల్ల, ప్యాకేజ్డ్ తాగునీటి బాటిల్ రైల్ నీర్ ఒక లీటరు అన్ని ఇతర బ్రాండ్ల ధర మునుపటి పదిహేను రూపాయల నుండి పద్నాలుగు రూపాయలకు తగ్గుతుంది. అదేవిధంగా, 500 మిల్లీలీటర్ల బాటిళ్ల ధరలను మునుపటి పది రూపాయల నుండి తొమ్మిది రూపాయలకు తగ్గించారు. నీటి బాటిళ్ల సవరించిన ధరలు ఈ నెల 22 నుండి అమలులోకి వస్తాయి.

**NSD**

**EVE. ADD GUJARAT - PM VISIT**

గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు అహ్మదాబాద్ సమీపంలోని పురాతన పట్టణం లోథల్‌ను సందర్శించి, నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ (NMHC) పురోగతిని సమీక్షించారు. ఒకప్పుడు సింధు లోయ నాగరికతకు ముఖ్యమైన వాణిజ్య కేంద్రంగా ఉన్న చారిత్రాత్మక ప్రదేశంలో 4 వేల 500 కోట్ల రూపాయల వ్యయంతో NMHC ని అభివృద్ధి చేస్తున్నారు. భారతదేశ ఘనమైన  సముద్ర వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడం దీని ముఖ్య ఉద్దేశ్యం. అంతకుముందు, ప్రధానమంత్రి ధోలేరా స్మార్ట్ సిటీ వైమానిక సర్వేను కూడా చేపట్టారు.

**NSD**

**PM-AHMEDABAD**

భారతదేశం విదేశాలపై ఆధారపడకుండా ప్రతి రంగంలోనూ స్వావలంబన సాధించాలని పిలుపునిస్తూ  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే

దార్శనికతను సాకారం చేసుకోవాలని అన్నారు. అహ్మదాబాద్ లోని భావ్‌నగర్‌లో ఈ రోజు జరిగిన 'సముద్ర సే సమృద్ధి' కార్యక్రమంలో ప్రధానమంత్రి 32 వేల 000 కోట్ల రూపాయలకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మోదీ ముంబై అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌తో పాటు 7,800 కోట్ల రూపాయలకు పైగా విలువైన అనేక ప్రధాన సముద్ర ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ .... 2047 నాటికి ప్రపంచ సముద్ర వాణిజ్యంలో భారత్ వాటాను మూడు రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

**బైట్ ..........**

**NSD**

**NIRMALA SITARAMAN - GST SLABS**

దేశ ప్రజల ప్రయోజనం కోసం జిఎస్‌టి స్లాబ్‌లను సవరించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈరోజు టుటికోరిన్‌లోని కోవిల్‌పట్టిలో జరిగిన అగ్గిపుల్లలు, బాణసంచా తయారీ సంఘాల శతాబ్ది ఉత్సవాల్లో ప్రసంగిస్తూ... మంత్రి ప్రభుత్వం 2047లో వికసిత్ భారత్ దీర్ఘకాలిక దార్శనికతతో పనిచేస్తోందని అన్నారు. బాణసంచా, అగ్గిపుల్లల తయారీదారుల ప్రయోజనం కోసం ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందని చెప్పారు. జిఎస్‌టి తగ్గింపు కారణంగా ఈ నెల 22 నుండి ప్రజలు చాలా తక్కువ ధరలకు వస్తువులను కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. పండుగలు జరుపుకోవడానికి ప్రజలకు సహాయపడే 375 వస్తువులకు జిఎస్‌టి రేట్లను తగ్గించామని చెప్పారు.

**NSD**

**CONSUMERS- GST HELPLINE**

GST సంస్కరణలలో భాగంగా - వినియోగదారుల వ్యవహారాల శాఖ- జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌లో GST ఫిర్యాదుల పరిష్కారాన్ని ప్రారంభించింది. సవరించిన GST రేట్లు, మినహాయింపులు సోమవారం నుండి అమలులోకి వచ్చిన తర్వాత, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడానికి ఒక పోర్టల్ ను ప్రారంభించిందని

వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇందులో ఆటోమొబైల్స్, బ్యాంకింగ్, ఇ-కామర్స్, FMCG, ఇతర GST సంబంధిత ఫిర్యాదులను నమోదు చేయచ్చని పేర్కొంది. వినియోగదారులు టోల్-ఫ్రీ నంబర్ 1-9- 1- 5 లేదా INGRAM పోర్టల్ ద్వారా పదిహేడు భాషలలో తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**EVE BADMINTON CHINA-MASTERS**

షెన్‌జెన్ అరీనాలో జరిగే - చైనా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్, పురుషుల డబుల్స్ సెమీఫైనల్ మ్యాచ్ - భారత జంట - సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి మలేషియా జంట - ఆరోన్ చియా, సోహ్ వూయ్ యిక్ ల మధ్య జరుగుతోంది. కడపటి వార్తలు అందేసరికి భారత జంట మొదటి గేమ్‌ను గెలుచుకుంది, రెండవ గేమ్ కొనసాగుతోంది.

**NSD**

**WEATHER:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వచ్చే రెండు రోజుల్లో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

.....ప్రెస్ నోట్

**GAURAV : PAWAN EP-I 20.09.2025**

**NIRMALA SITARAMAN - GST SLABS**

Union Minister for Finance Nirmala Sitharaman has said that GST slabs were reformed for the benefit of the citizens of the Country. Addressing the centenary celebrations of the match sticks and fireworks manufacturing associations at Kovilpatti, Tuticorin today, she said that the Government was working with a long term vision of  Viksit Bharat in 2047. She asserted that the Government would render all assistance for the benefit of  the fireworks and match sticks manufacturers. The Minister informed that from the 22nd of this month people can be relieved that they can buy things at a much lower cost because of the reduction in GST. She said that the gst rates were reduced for 375 goods which would help people celebrate the festivals.

<><><>**JOY/CHENNAI/MAIL/1609 HRS**

**GAURAV** **EP-I**

**20-09-2025**

**GST-RAILWAYS**

In an effort to directly pass on the benefits of GST reduction to consumers, the Ministry of Railways has announced to slash the MRP of packaged drinking water available in trains and railway premises. Thus, packaged drinking water bottle Rail Neer and all other brands of one litre will be priced at fourteen rupees, from the earlier fifteen rupees. Similarly, prices of such bottles of 500 millilitres have been reduced to nine rupees from the earlier ten rupees. The revised prices of water bottles will be applicable from the 22nd of this month.

**<><>RISHU/ANAND/1622 HRS**

**GAURAV : PAWAN EP-I 20.09.2025**

**EVE. ADD GUJARAT - PM VISIT**

Prime Minister Narendra Modi who is on a tour to Gujarat, today visited ancient town Lothal near Ahmedabad and reviewed progress of the National Maritime Heritage Complex (NMHC) in Lothal. The PM inspected completed works and chaired a review meeting with officials. The NMHC is being developed at the cost of 4,500 crore rupee at the historic site of Lothal which was once a significant trading centre of the Indus Valley Civilization. It aims to showcase India’s rich maritime legacy to the world. Earlier, the PM also undertook an aerial survey of Dholera smart City.

<><><>

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/1655 HRS**

**GAURAV EP-II**

**20.09.25**

**EVE BADMINTON CHINA-MASTERS**

In China Masters 2025 Badminton, Men's doubles semifinal match is underway between Indian pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty and Malaysian pair of Aaron Chia and Soh Wooi Yik in Shenzhen Arena. The Indian pair has won the first game and the second game was in progress when reports last came in. Satwiksairaj and Chirag had defeated Chinese pair of Ren Xiang Yu and Xie Haonan 21-14 21-14 in the quarterfinals yesterday.

**PARAS/NET/1753 HRS**

**GAURAV : PAWAN EP-I 20.09.2025**

**HYDERABAD - PRASAR BHARTI**

Prasar Bharati Chairman Navneet Kumar Sehgal exhorted the officers and employees of Doordarshan Kendra, Hyderabad to come closer to the public through qualitative programmes. He said people should be strengthened with information to enable them to take part in nation-building. Mr Sehagal visited DDK today and reviewed its activities. On the occasion, the Chairman gave several suggestions to the employees for increasing the quality of the programmes. Earlier, participating in Hindi Pakhwada celebrations in the Kendra, he opined that one should know at least three languages to excel in life. The Chairman inspected Akashvani Hyderabad Kendra yesterday during his two-day visit to Hyderabad.

<><><>

**M S LAKSHMI/HYDERABAD/MAIL/1656 HRS**

**GAURAV** **EP-I**

**20/09/2025**

**CONSUMERS- GST HELPLINE**

Department of Consumer Affairs has enabled GST grievance redressal on National Consumer Helpline as part of Next-Gen GST Reforms. Ministry of Consumer Affairs, Food and Public Distribution in a statement said that a dedicated category has been enabled on the Integrated Grievance Redressal Mechanism-INGRAM portal to address the expected consumer queries and complaints following the implementation of revised GSTrates and exemptions effective from Monday. This category features major sub-categories including Automobiles, Banking, Consumer Durables, E-commerce, FMCG and others wherein GST related complaints will be

registered. This initiative is expected to strengthen GST compliance and promote a participatory governance model by empowering consumers to become active stakeholders in fair market practices.The National Consumer Helpline has emerged as a single point of access for consumers across the country to register grievances at the pre-litigation stage.The Ministry said that consumers can now lodge their complaints in seventeen languages via toll-free number 1915 or through INGRAM portal.

**<><<> Anand 1621 HRS**

**AKASHVANI** **PRABHAKAR::CHANCHAL**
**NEWS SERVICES DIVISION**
**ENGLISH - 1805 HRS** **20.09.2025**

**THIS IS AKASHVANI;**
THE NEWS READ BY :: **VALSA WILLIAMS**
**(SIGNATURE TUNE)**
**<><><>**

Prime Minister Narendra Modi has called for self-reliance in every field, asserting that India's dependence on foreign countries remains one of its biggest enemies. He said it is high time that India stands before the world as a self-reliant nation to realise the vision of a developed India by 2047. The Prime Minister was addressing the 'Samudra Se Samriddhi' programme in Bhavnagar today. Unveiling his government's vision to make India a maritime superpower, Prime Minister Narendra Modi said the country aims to triple its share in global maritime trade by 2047.

**[S/- PM-MERITIME POWER - 32 SECS] 32 SECS**

During the programme, the Prime Minister inaugurated and laid the foundation stone for multiple projects worth over 32,000 crore rupees. Mr. Modi also inaugurated Mumbai International Cruise Terminal along with several major maritime projects valued at more than 7,800 crore rupees.

Prime Minister Narendra Modi who is on a tour to Gujarat, today visited ancient town Lothal near Ahmedabad and reviewed progress of the National Maritime Heritage Complex (NMHC) in Lothal. The PM inspected completed works and chaired a review meeting with officials. The NMHC is being developed at the cost of 4,500 crore rupee at the historic site of Lothal which was once a significant trading centre of the Indus Valley Civilization. It aims to showcase India's rich maritime legacy to the world. Earlier, the PM also undertook an aerial survey of Dholera smart City.

**<><><>**